# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 157. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.04.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## పోసాని కృష్ణ మురళికి 10 రోజుల రిమాండ్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులుసోమవారంసాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా సర్కార్ అడుగులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా సర్కార్ అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను వారి కోసం ప్రవేశ పెట్టింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న తలంపుతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను అమలు పరుస్తోంది. గతంలో మహిళా సంఘాలంటే స్వయం ఉపాధి మాత్రమే, కానీ నేడు పది మందికి ఉపాధి కల్పిస్తూ మన్ననలు అందుకుంటున్నాయి. సంపద సృష్టిలో అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళల భాగస్వామ్యం జీడీపీలో 40 శాతానికి మించి ఉండగా, మన దేశంలో వారి వాటా 18 శాతంలోపే ఉంది. అందుకే సంపద సృష్టిలో భాగస్వామ్యం పెంపొందించడం ద్వారా వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

# నీటి వాటాలు తేల్చండి

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. కృష్ణా పరివాహకంలో 70శాతం తెలంగాణలో కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భేటీ వివరాలను వెల్లడించారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ క ృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని అన్నారు. ఏండ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ వారికి కేటాయించిన మొత్తానికి మించి నీటిని తరలించుకు పోయిందని తెలిపారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రికి తెలిపినట్టు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

అనుమతుల్లేకున్నా..బనకచర్ల నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ




చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఎటువంటి చర్చ జరగలేదని వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని స్పష్టం చేశారు.

పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 ఏండ్ల పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజరు భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో భారీ స్కాం ?

అమృత్ తెలంగాణ: జీహెచ్ఎంసీలో భారీ స్కాం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ పేరిట ఏర్పాటైన ఏజెన్సీ.. రిటైర్డ్ అధికారి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ లైసెన్స్ తీసుకుని జీహెచ్ఎంసీలో దాదాపు రూ.30 కోట్ల నుంచి 40 కోట్ల విలువైన పనులను దక్కించుకున్నట్టు సమాచారం. ఓ వ్యక్తి స్పెషల్ క్లాస్ లైసెన్స్‌ను సైతం నకిలీగా తయారు చేసి (ప్రస్తుతం) కోట్లాది రూపాయల పనులు చేస్తున్నాడని పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఇందుకుగాను కొంత మంది అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు సహకరించారని తెలిసింది.

ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ పేరిట ఏర్పాటైన ఏజెన్సీ నకిలీ లైసెన్స్‌తో జీహెచ్ఎంసీలో కొద్ది సంవత్సరాలుగా పనులు దక్కించుకుంటున్నట్టు బీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కమిషనర్ ఇలంబర్తికి ఫిర్యాదు చేశారు. ఈ సంస్థ ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు రూ.30 కోట్ల నుంచి రూ.40 కోట్ల విలువైన పనులు చేసినట్టు బీసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధి జి.సాయికిరణ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ఏజెన్సీ నడిపిస్తున్న వ్యక్తి ఇటీవల తాను సెకండ్ క్లాస్ పనులు చేసేందుకు కూడా అర్హుడనంటూ ఫేక్ లైసెన్స్ సృష్టించి ఇప్పటికీ జీహెచ్ఎంసీ పరిధిలో




కోట్లాది రూపాయల పనులు చేస్తున్నట్టు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. రిటైర్డు అయిన అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి, మరికొన్ని పనులకు సంబంధించిన టెండర్లను కూడా దక్కించుకున్నట్టు వారు కమిషనర్‌కు వివరించారు. బిల్లులు చెల్లించే అకౌంట్స్ విభాగంతోపాటు ఈ పనులకు అనుమతులు ఇచ్చి, బిల్లులు రాసిన అధికారుల పాత్రపైనా పూర్తి విచారణ చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ సమగ్రవిచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీనిచ్చారు. ఇదిలావుండగా ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ ఫేక్ సంస్థ అని, అందుకు సంబంధించిన ఆధారాలతో సీఎం రేవంత్‌రెడ్డికి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో పాటు స్టేట్ విజిలెన్స్‌కు కూడా ఫిర్యాదులు చేసినట్టు సాయికిరణ్ వివరించారు.

తాము పనులు చేసినా..

ఉన్నత చదువులు చదువుకుని అర్హతకు తగిన ఉద్యోగం లభించక, జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ పనులు చేస్తూ, తాము జీవించటంతోపాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పిస్తున్నామని బీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి సాయికిరణ్ తెలిపారు. అప్పులు తెచ్చి, ఆస్తులను తనఖా పెట్టి పనులు చేసినా ఇప్పటి వరకు ఏడాది నుంచి బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల సంతకాలను ఫోర్జరీ చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్న కొందరు కాంట్రాక్టర్ల కారణంగా తాము ఇబ్బందుల పాలుకావాల్సి వస్తోందని అన్నారు.

# బురద మట్టిలోనే కార్మికులు

**మరో నాలుగు రోజులు పట్టే అవకాశం?**

**ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గంలో మూడు షిఫ్టులుగా రెస్క్యూ టీములు**

**ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకం**

**సమస్యగా టీబీఎం మిషన్**

**మరమ్మతులు పూర్తికాని కన్వేయర్ బెల్ట్**


**సహాయక బృందాల అధికారులతో సమీక్ష**

**ఇప్పటికీ కేంద్రం పాత్ర నామమాత్రమే!**

**ఇక రోబోలతో పనులు**

మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి పది రోజులైంది. రెస్క్యూ టీమ్‌లు మూడు షిఫ్టుల్లో దాదాపు 300 మందికిపైగా కార్మికులతో రాత్రీ పగలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నా.. ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకంగా మారింది. టన్నెల్‌లో ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్టు అధికారులు తెలిపారు. టీబీఎం మిషన్‌ను గ్యాస్ కట్టింగ్ ద్వారా తొలగించడం, తునకలను బయటకు పంపడం కష్టసాధ్యంగా మారింది. ప్రమాదకరంగా మారిన ఈ సొరంగంలో కార్మికులు, అధికారులు పనిచేయడం రిస్క్‌తో కూడిన పని. దీంతో ఇక నుంచి రోబోలను ఉపయోగించి మట్టిని తొలగించేందుకు ప్రయత్నాలు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనులు జరిగితే కార్మికులను బయటకు తీసే అవకాశముంది. అయితే సొరంగం పనుల్లో కేంద్ర ప్రభుత్వ పాత్ర నామమాత్రంగానే కనిపిస్తోంది. తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులు కేంద్రంలో ఉండి విమర్శలు చేయడం తప్ప ప్రమాదం పట్ల ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారుల తో సోమవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో టన్నెల్ ఇన్‌లెట్ ఆఫీస్ వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు వేగం చేసి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు




తీసుకున్నట్టు వివరించారు.

సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 సంస్థలకు సంబంధించిన బృందాలతో అధికారులు సహయక చర్యలపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ, ప్రత్యేక అధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో సొరంగంలో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సొరంగంలో నీరు రాకుండా.. ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలు నిరంతరం పని చేస్తున్నాయని అధికారులు వివరించారు.

టీబీఎం దగ్గరనే పొంచి ఉన్న ప్రమాదం

సొరంగంలో ప్రధాన మిషన్ దగ్గర ప్రమాదముంది. ఇరువైపులా సొరంగాన్ని తవ్వే టీబీఎం మిషన దగ్గర చివర ఐదు మీటర్ల వరకు రివేట్మెంట్ ఉండదు. ఇప్పుడు జరిగిన ప్రమాదం టీబీఎం కంటే ముందు రివేట్మెంట్ లేకుండా వదిలేసిన దగ్గర కొండ నుంచి నీరు ఉబికి వచ్చి తన్నేళ్లు చేరింది. దీంతో టీబీఎం దగ్గర ఉన్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. అయితే 15 టన్నుల బరువు కలిగిన టీబీఎం మిషన్‌ను తొలగించడం అంత సులువు కాదు. ఒకవేళ యంత్రాలతో తొలగించినా తిరిగి కొండ మీద నుంచి రాళ్లు.. మట్టి పడే అవకాశాలున్నాయి. అందుకే సాంకేతికంగా ముందుకు వెళ్లాలని ప్రమాద స్థలంలో ఇక రోబోలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. రోబోలు పనిచేసినా కన్వేయర్ బెల్ట్ పనిచేయకపోతే మట్టి బయటకు తీయడం కష్టమే. అందుకే టీబీఎం మిషన్‌కు ముందే కన్వేయర్ బెల్టు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అంతా సజావుగా జరిగితే బురదలో చిక్కుకున్న కార్మికులను మరో మూడు నాలుగు రోజుల్లో బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయని తెలిపారు.

# ఐఐటీ బాబా అరెస్ట్.. బెయిల్‌పై విడుదల..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహా కుంభమేళాలో ఐఐటీ బాబాగా ఫేమస్ అయిన అభయ్ సింగ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడిపోతుందని చెప్పి అట్టర్ ప్లాప్ అయిన బాబా సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో ట్రోలింగ్‌కు గురయ్యాడు. ఆ విషయం మరువక ముందే ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచాడు. ఓ హొటల్‌లో గంజాయి స్వీకరిస్తూ దొరకడంతో జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్‌పై విడిచిపెట్టారు. ఐఐటీ బాబా రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఓ హొటల్‌లో ఉన్నాడని, ఆయన ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని ఇవాళ మధ్యాహ్నం పోలీసులకు సమాచారం వచ్చింది. దాంతో ఆ హొటల్‌కు వెళ్లి పరిశీలించగా బాబా గంజాయి మత్తులో జోగుతూ కనిపించాడు. పోలీసులు ప్రశ్నించగా గంజాయి తీసుకున్నానని ఒప్పుకున్నాడు.




# నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఉత్కంఠ పోరు

అమృత్ తెలంగాణ: ఖమ్మం - వరంగల్ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలుపొందారు. ఉత్కంఠ పోరులో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లతో ఆయన విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్- మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన మల్క కొమురయ్య విజయం సాధించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తి ఫలితం రావాలంటే మంగళవారం అవుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి 11గంటల వరకు పరిస్థితి పరిశీలిస్తే.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా చెల్లనివి లెక్కించడానికే అధిక సమయం తీసుకుంది. మొత్తం 3,55,159 ఓటర్లకుగాను 2,50,106ఓట్లు పోలయ్యాయి. ఇందులో రాత్రి 10గంటల వరకు లక్ష ఓట్లు మాత్రమే ప్రాథమికంగా లెక్కించారు. 8వేల వరకు చెల్లనివిగా గుర్తించారు. మరో లక్షా 50వేల వరకు ఓట్లు లెక్కించాల్సి ఉంది. మొత్తంగా పదివేల ఓట్లు చెల్లనిఓట్లు ఉండే అవకాశం ఉంది.

కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి మొత్తం 27,088ఓట్లకుగాను 24,895ఓట్లు పోలయ్యాయి. ఇందులో గెలుపు కోటా ఓట్లు 12073గా నిర్ధారించగా.. బీజేపీ అభ్యర్థి ముల్క కొమురయ్యకు 12959ఓట్లు వచ్చాయి. పీఆర్‌టీయూ నుంచి పోటీ చేసిన వంగ మహేందర్‌రెడ్డికి 7182, టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, ఎస్సీఎస్టీయూఎస్ మద్దతుతో పోటీ చేసిన అశోక్‌కుమార్‌కు 2621ఓట్లు పోలయ్యాయి. తరువాతి స్థానంలో మరో అభ్యర్థి కూర రఘోత్తమ్‌రెడ్డికి 428ఓట్లు మాత్రమే వచ్చాయి. కరీంనగర్ గ్రాడ్యుయేట్ బ్యాలెట్ బ్యాక్సులు 499కాగా 21 టేబుల్లలో వీటిని లెక్కిస్తున్నారు. అందించిన సమాచారం మేరకు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ ఉంది.




ఉత్కంఠ భరితంగా నల్లగొండ లెక్కింపు ప్రక్రియ

నల్లగొడ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా రెండో ప్రాధాన్యత ఓట్లతో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెటడ్డి గెలుపొందారు. 18 మంది ఎలిమినేషన్ అనంతరం శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టుగా ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు. మొత్తం పోలైన ఓట్లు 24135, మొత్తం అర్హత పొందిన ఓట్లు 23641, చెల్లని ఓట్లు 494, రావాల్సిన కోటా 11821గా నిర్ధారించినట్టు తెలిపారు. సాయంత్రం 4గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. అందులో అలుగుబెల్లి నర్సిరెడ్డికి 4820, పులి సరోత్తంరెడ్డి కి 2289, శ్రీపాల్‌రెటడ్డి పింగిళికి 6035, పూల రవీందర్‌కి 3115, హర్షవర్ధన్‌రెడ్డికి 4437, ఎస్.సుందర్‌రాజు 2040 ఓట్లు వచ్చాయి.

ఎలిమినేట్ జరిగింది ఇలా..

చిలుక చంద్రశేఖర్ మొదట ఎలిమినేట్ చేశారు. రెండో ఎలిమినేట్ అయినా అభ్యర్థి కంటే సత్యనారాయణ, మూడో ఎలిమినేట్ అయిన అభ్యర్థిగా బంక రాజు, నాలుగో ఎలిమినేట్ అభ్యర్థి పురుషోత్తం రెడ్డి, ఐదో ఎలిమినేట్ అయిన అభ్యర్థి లింగడి వెంకటేశ్వర్లు, ఆరవ ఎలిమినేట్ అయిన అభ్యర్థి స్వాతి, ఏడవ ఎలిమినేట్ అయిన అభ్యర్థి గోపాల్ రెడ్డి, 8వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి జంకటి కైలాసం, 9 ఎలిమినేట్ అయిన అభ్యర్థి తాటికొండ వెంకటరాజయ్య, 10వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి ఏలే చంద్రమోహన్, 11వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి జయశంకర్, 12వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి బాబురావు, 13వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి వెంకటస్వామి కొలిపాక, 14వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి సుందర్ రాజ్, 15వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి, 16వ అభ్యర్థి పూల రవీందర్, 17వ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి, 18వ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎలిమినేట్ అయ్యారు.

గెలుపోటములు సహజం : యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

ఎన్నికల్లో గెలుపోటములు సహజం. ఓటమిని అంగీకరిస్తున్నా. గెలిచిన అభ్యర్థి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాలి. ఓడిపోయినందుకు బాధపడటం లేదు. మొదటి టర్మ్‌లో మంచి ఎమ్మెల్సీగా గుర్తింపు పొందాను. ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాడాను. పరిష్కారం అయ్యేలా పని చేశాను. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేశాను. ఉపాధ్యాయులు రెండోసారి నన్ను గెలిపించాలని అనుకోలేదేమో. ప్రచారం ఉధృతంగా చేసినా నేను ఎందుకు ఓడిపోయానో ఉపాధ్యాయులకు తెలుసు. దాని గురించి ఇప్పుడు మాట్లాడాలని అనుకోవడం లేదు. ఓడినా ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి పని చేస్తాను.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతా : శ్రీ పాల్ రెడ్డి

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తాను. ఇది ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇచ్చిన తీర్పు. ఉపాధ్యాయులు ఆత్మగౌరవం విజయం. ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా విజయం మా సొంతమైంది. రాష్ట్రంలో పాఠశాల, ఉన్నత విద్య కోసం కృషి చేస్తాను.

## ప్రశ్నించే గొంతుకని గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



అమృత తెలంగాణ బైంసా ఏడాది కాంగ్రెస్ పాలనపై మేధావులు సరియైన తీర్పు చెప్పారు.. బిజెపి అభ్యర్థి మల్క కోమరయ్యను గెలిపించి, ఉపాధ్యాయ లోకం కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పారు. ప్రథమ ప్రాధాన్యత ఓట్లతోనే బిజెపి అభ్యర్థి గెలిచి చరిత్ర సృష్టించారు. ఇది బిజెపికి మరో ఘనమైన విజయం. ప్రశ్నించే గొంతు కను గెలిపించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. ముధోల్ నియోజకవర్గం నుండి పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు బిజెపి పక్షాన నిలవడం తో నిరంతరం వారి సమస్యల పరిష్కారానికి బిజెపి ఎల్లప్పుడు వెన్నంటే ఉంటుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు తొలిమెట్టు... ప్రజల పక్షాన నిరంతరం బిజెపి పోరాడుతుంది..

## బైంసా న్యూస్ ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసినా లయన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యంరెడ్డి




రక్తదానం ఇస్తున్న డాక్టర్ ముత్యం రెడ్డి

అమృత్ తెలంగాణ మహారాష్ట్ర పేషెంట్ ఎమర్జన్సీ ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా డాక్టర్ వృత్తి లో పెద ప్రజలకు సేవ చేస్తు తను సమాజం కోసం తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఫోన్ చేసిన వెంటనే డాక్టర్ ముత్యం రెడ్డి స్పందించి జీవందన్ బ్లడ్ బ్యాంక్ వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది . ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత డాక్టర్ ముత్యము రెడ్డి ప్రత్యేక ధన్యవాదముల.. ఇవ్వడం జరిగింది..ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామరక్తదానం యొక్క ప్రాధాన్యత రక్తదానం ద్వారా మూడు ప్రాణాలను కాపాడవచ్చు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటవచ్చు. ఈ సంఘటన ద్వారా డాక్టర్ ముత్యము రెడ్డి చూపించిన ఆదర్శం సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది

## వడ్తల్ లో దొంగతనం




ముధోల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని వడ్తల్ గ్రామంలో తాళం వేసిన ఇంటిని గుర్తువతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంటిలోని బీరువాలో ఉన్న నాలుగుతులాల బంగారంఆభరణాలు, పది తులాలవెండి .నగదు రూ.17వేల రూపాయలుఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసుల కథనం ప్రకారం వడ్తల్ గ్రామానికి చెందిన దుడ్డు గంగన్న అనే వ్యక్తి ఈనెల 1వ తేదీన తన కుటుంబ సభ్యులతోకలిసిఇంటికి తాళం వేసి తమ బంధువు ల ఇంటికి శుభ కార్యం కోసం మండలంలోని అష్టా గ్రామానికి వెళ్ళాడు. బంధువు ల ఇంటి నుండి సోమవారం తన ఊరికి తిరిగి వచ్చాడు.ఐతే తన ఇంటి తాళం పగులకొట్టి ఉండటంతో ఇంట్లో వెళ్లి చూశారు .బీరువా లోంచి బంగారం, వెండి తో పాటు నగదు గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్ళరనివిగ్రహించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటన స్థలాన్ని SI సంజీవ్ పరిశీలించారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు si తెలిపారు

## సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజనీ తాండ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని అంజనీ తాండ, గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రాథోడ్ శ్రీను, ఉపాధ్యక్షుడిగా జాదవ్ పీరజి, జనరల్ సెక్రెటరీ జాదవ్ దిలీప్, సెక్రటరీ రాథోడ్ శంకర్, కోశాధికారి, చౌహాన్ తానాజీ, క్రియాశీలక సభ్యులుగా సుధాకర్, రాథోడ్ ఉరాజ్, రాథోడ్ హీరాలాల్, చౌహన్ బాపజీ, జాదవ్ శివానంద్, జాదవ్ శ్రీధర్ లు ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో సీఈఓ అనిల్ కుమార్ సభ్యులు బర్కుంట ముత్యం, షేక్ సాజిత్ లు పాల్గొన్నారు

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన తెలంగాణ కిషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నూతన వధువు వరులను ఆశీర్వదించిన తెలంగాణ కిషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పట్టణంలోని తనీషా గార్డెన్ లో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంబడి మధు కుమారుడు ఎంబడి విష్ణు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు.. ఆయన వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, రంజిత్ రెడ్డి , రెండ్ల రాజన్న , పరాంకుశం వెంకటేష్ , కొత్తపెల్లి అడేళ్లు , ఆదిత్య (బబ్లు) తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ రాజరాజేశ్వర జాతర..



కుబీర్ :అమృత్ తెలంగాణ: గత ఐదు రోజుల నుంచి కొనసాగుతున్న శివరత్రి వేడుకలు ఆదివారంతో ముగిసాయి. జాతర సందర్భంగా పాలు దుకాణాలు వెలసిన దింతో చివరి రోజైన ఆదివారం రోజున ముందుగా శ్రీ రాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి డప్పు చప్పుల మధ్యన ఆలయానికి వచ్చి శ్రీరాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి కుస్తీ పోటీలను ప్రారంభించారు. ముందుగా టెంకాయ తో ప్రారంభమైన కుస్తీ చివరి వరకు కొనసాగాయి. ఈ కుస్తీ పోటీలో పాల్గొనేందుకు కుబీర్ మండలంతో పాటు తనూర్, కుంటలు, బైంసా మరియు మహారాష్ట్ర లోని నాందేడ్, భోకర్, హిమాయత్ నగర్ తో పాటు చుట్టూ ప్రక్కల నుంచి అధిక సంఖ్యలో మల్లాయోధులు హాజర్యారు. ఈ పోటీలను తిలికించడనికి జిల్లాలోని పాలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు.ఈ పోటీలో గెలుపొందిన మహారాష్ట్ర కు చెందిన సాయినాథ్ బిద్రెలి కి చెందిన మల్లాయోధుడికి మొదటి బహుమతి 7వేలు నగదు రెండో బహుమతి 3500 అందజేశారు.ఫార్డి బి గ్రామానికి చెందిన ఇందూర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఆలయనికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చెపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ అధ్యక్షులు వి మోహన్ తూము రాజేశ్వర్ పోశెట్టి శేరి సురేష్ గాయకవాడ్ తుకరం కుష్టాపూర్ బాబు మడి ప్రవీణ్ బ్యారప్ కానోబా నాగుల మల్లన్న లింగేశెట్టి రాజు శేరి సుభాష్ ఆయా గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.కుబీర్ ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ చెపట్టారు.

## విద్యార్థులకు వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరం..

రాయపోల్ :అమృత్ తెలంగాణ: విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరమని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ స్వప్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోలు ప్రధాన ఉపాధ్యాయులు ఎం నాగరాజు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి ఎంజేపీ గురుకుల పాఠశాలలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లాబరేటరీ సందర్శన చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ ప్రోగ్రాంలో భాగంగా సైన్స్ ఎక్స్పోజర్ విజిట్ ను దౌల్తాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా సైన్స్ లాబరేటరీని సందర్శించి విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక అంశాల పైన పరిజ్ఞానాన్ని సంపాదించుకున్నారు. అనంతరం రెండు పాఠశాలలు కలిసి నిర్వహించబడిన క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొన్నారు. అలాగే కిచెన్ గార్డెన్ పరిశీలించి వివిధ రకాల మొక్కల జీవన విధానాలను వాటి ప్రాధాన్యతను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల కుమారు, చంద్రకాంత్, రాజా, వెంకటలక్ష్మి, వెంకట్, సంజయ్, నర్సింగరావు, మెట్టు రాము ,హరీష్ ,స్వాతి, గోవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో ఒకరికి తీవ్ర గాయాలు

### కాంక్రీట్ మిక్సర్ వాహనము అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం..

### గాయపడ్డ బాధితుడికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన



ప్రమాదంలో గాయపడ్డ ఎనుగందుల పండరి, దృశ్యం



ప్రమాదానికి కారణమైన కాంక్రీట్ మిక్సర్ వాహనం




ప్రమాదానికి గురైన టు వీలర్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 3 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ గ్రామానికి చెందిన ఏనుగందుల పండరి, 52 బీడీ కంపెనీలో పని చేస్తాడు. ప్రతిరోజులాగా ఈరోజు సోమవారం ఉదయం బీడీలు పంచడానికి కుంటాల నర్సాపూర్ జి మండలంలోని తిమ్మాపూర్ గ్రామాలకు వెళ్ళి తిరిగి సాయంత్రం తన యొక్క మోటార్ సైకిల్ TS18-G-2689 పై ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో సాయంత్రం అందాజా నాలుగు గంటల సమయంలో అంజని తాండ గ్రామ శివారులోకి వచ్చేసరికి తనకి ఎదురుగా అంజని తాండ వైపు నుండి తిమ్మాపూర్ గ్రామానికి వెళ్ళుచున్న ఒక కాంక్రీట్ మిక్చర్ వాహనము TS09-UD-0940 డ్రైవర్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజయ్ సింగ్ గోండు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ పండరి మోటార్ సైకిల్ ను ఎదురుగా బలంగా ఢీకొట్టడంతో పండరి, మోటార్ సైకిల్ పై నుండి రోడ్డుపై పడగా తలకి తీవ్రమైన గాయాలు కావడంతో వెంటనే ఇరుగు పొరుగువారు అంబులెన్స్ లో నిర్మల్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో కి తరలించి వైద్యం అందిస్తున్నారని కుంటాల, మండలంలోని దవ్వేల్లి, గ్రామానికి చెందిన తన వియ్యంకుడు ఆడెపు రాజేశ్వర్ కాంక్రీట్ మిక్చర్ వాహన డ్రైవర్ పై ఫిర్యాదు చేయడంతో ఎస్సై సాయికిరణ్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,





నిర్మల్ జిల్లా కుంటాల మార్చ్ 3 అమృత్ తెలంగాణ కుంటాల మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యంతో పట్వారి లింబాగిరి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి, సోమవారం వెళ్లి వారి కుమారులు ప్రముఖ న్యాయవాదులు సాదుల సుదర్శన్,గోవర్ధన్, ను వారి అన్న మరియు వారికుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యేతో మాజీ జెడ్పిటిసి బుచ్చన్న, డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగర్ రావు,AMC డైరెక్టర్ సాయికిరణ్, రమేష్, పాల్గొన్నారు

## ప్రజావాణి కి 64 దరఖాస్తులు

### అదనపు కలెక్టర్ శ్యామలాదేవి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పై ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలు 64 వచ్చాయని తెలిపారు మున్సిపల్, పంచాయితి, విద్యా, వైద్యం, ఇరిగేషన్, రెవెన్యు, తదితర శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యు విభాగం, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయ.నైనది



సోమవారం యసంగి వరి పంట ప్రస్తుత స్థితిగతుల పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి.

# నిరంతర కఠోర శ్రమ వల్ల ఉన్నత స్థాయి క్రీడల్లో రాణించవచ్చు - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.

**రాష్ట్రస్థాయి క్రీడల్లో పథకాలు సాధించిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.**

**ఒక బంగారు, ఒక కాంస్య, 8 రజత సాధించిన ఏడుగురు సిబ్బంది.**

**భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించే దిశగా కృషి చేయాలని సిబ్బందికి సూచన.**

**శాలువాతో సత్కరించి, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.**

**8 అంశాలు 10 పథకాలు సాధించిన సిబ్బంది.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలు రెండు నెలల పాటు కరీంనగర్ నందు జరిగిన సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా నుండి పాల్గొన్న పోలీసు సిబ్బందికి 8 రంగాలలో 10 పథకాలను సాధించి జిల్లా కీర్తిని పెంపొందించడం జరిగింది. ఈ పది పథకాలను ఏడుగురు సిబ్బంది సాధించడం హర్షనీయం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో సిబ్బందిని ఆహ్వానించి సాధించిన పథకాలను ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరంగా కఠోర శ్రమ వల్ల భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించవచ్చు అని సిబ్బందికి తెలియజేశారు. 7 గురు సిబ్బంది సాధించిన పథకాలు పోటీ చేసిన అంశాల వివరాలు.

1) ఏ రూప - ఉమెన్ కానిస్టేబుల్ జైనథ్ పోలీస్ స్టేషన్ - యోగ లో- రాష్ట్రస్థాయిలో బంగారు పతకం.

2) పి మీర్ సింగ్ - కాంస్య పథకం - రెజ్లింగ్ - క్యూఆర్టి అదిలాబాద్.

3) కె ముఖేష్ కుమార్ - 2 రజత పథకాలు - కరాటే మరియు కుమటో - ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్.

4) ఏ రుచిత - రజత పథకం - జావలిన్ త్రో - ఏ ఆర్ హెడ్ కోటర్స్.

5) పి మీర్ సింగ్ - రజత పథకం - వెయిట్ లిఫ్టింగ్ - క్యూఆర్టి అదిలాబాద్.

6) ఎండి నస్మోద్దీన్ - రజత పథకం - వెయిట్ లిఫ్టింగ్ - క్యూఆర్టి అదిలాబాద్.

7) పి పూజ - 2 రజత పథకాలు - 4 / 100 రిలే మరియు 200/ పరుగు - ఏఆర్ హెడ్ కోటర్స్.

8) ఏం రోహిణి - రజత పథకం - 4 / 100 రిలే - ఏఆర్ హెడ్ కోటర్స్.

ఈ అంశాలలో ఏడుగురు సిబ్బంది 10 పథకాలను సాధించడం జరిగింది. సిబ్బంది అందరూ ప్రతి రోజు వ్యాయామం చేస్తూ, వారు సాధించిన అంశాలలో మరింతగా శ్రమిస్తూ మరిన్ని ఉన్నత స్థాయి పథకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, సీసీ దుర్గం శ్రీనివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో పంటలకు సాగునీటిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం సాయంత్రం హైదరాబాదు సచివాలయం నుంచి యాసంగిలో సాగు నీరు, వసతి గృహాల తనిఖీ, సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, యాసంగిలో సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాల వారీగా సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి సంబంధించి వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వసతి గృహాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి కార్యాలయాలలో మొదలుకొని, జిల్లాస్థాయి కార్యాలయాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోరు బావుల ఆధారిత పంట పొలాల రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసే విధంగా ఇప్పటికే అధికారులతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 57 ప్రభుత్వ వసతి గృహాలలో ఇప్పటికే అదనపు కలెక్టర్ తో కలిసి పలు వసతి గృహాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాల్లో గుర్తించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. వసతిగృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి రెండుసార్లు విద్యార్థుల తో కలిసి భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వసతిగృహాలలో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ పలు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టామన్నారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో

వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి వనరులను శుభ్రంగా ఉంచడం, నీటి వృథాను నివారించడం, ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. వేసవి కాలంలో సాగు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి జిల్లాప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6305646600 సంప్రదించాలని, అలాగే మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పి సి ఈ ఓ గోవింద్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో ప్రముఖ్యతపై డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలియజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులతో సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినులను వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత ,బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి, సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రిలకు వృత్తి నైపుణ్య శిక్షణ



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ హౌసింగ్ డిపార్ట్మెంట్, నేషనల్ అకాడమి ఆఫ్ కన్ స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని 14 మండలాల్లోని 34 మంది తాపీమేస్త్రి పని చేసే వారికి ఆరు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక డీపీఆర్ సీ న్యాక్ శిక్షణ కేంద్రంలో ప్రారంభించారు. పలువురు అధికారులు ఈ శిక్షణ కు సంబంధించి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటి నిర్మాణానికి కావలసిన మెలుకువలు, పలు సూచనలు వివరించారు. ఈ శిక్షణలో మేస్త్రీలకు ఉచిత భోజన వసతి రోజు రూ. మూడు వందల ఉపకారవేతనం యూనిఫాం హెల్మెట్ శిక్షణ మెటీరియల్ తో పాటు శిక్షణ అనంతరం సర్టిఫికేట్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బసవేశ్వర్, ఏ ఈ నాసిర్ అహ్మద్, పంచాయతీరాజ్ ఈఈ శివరామ్ రాథోడ్ న్యాక్ ఏ డీ నాగేంద్రం శిక్షకులు మహేష్ కుమార్, సిబ్బంది దీపక్, రమేష్, మెరి విక్టోరియా రాణి పాల్గొన్నారు.

# పరీక్ష భయం విడిచి, విజయాన్ని సాధించండి

## - మోటివేషనల్ స్పీకర్, లైఫ్ కోచ్ వాడేకార్ లక్ష్మణ్



వాడేకర్ లక్ష్మణ్ ఆనంధీత ఫౌండేషన్ నిర్మల్ చైర్మన్ మోటివేషన్ స్పీకర్

ప్రియమైన ఇంటర్మీడియట్ విద్యార్థులారా,

అమృత్ తెలంగాణ

పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, కానీ చాలా మంది విద్యార్థులు వాటిని ఒక పెద్ద భయంగా భావిస్తారు. నిజానికి, పరీక్షలు భవిష్యత్తును నిర్ధారించేవి కాదు, అవి కేవలం మీ జ్ఞానాన్ని అంచనా వేసే ఒక సాధనం మాత్రమే. కాబట్టి, భయాన్ని వదిలేసి, విజయాన్ని అంగీకరించడానికి సిద్ధంగా ఉండండి.

పరీక్ష అంటే భయం కాదు - ఇది ఓ అవకాశం!

విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమయపాలన, లక్ష్యం స్పష్టంగా ఉండటం చాలా అవసరం. పరీక్షల గురించి భయపడటంతో పాటు ఒత్తిడికి గురి కావడం సహజం. కానీ, ఈ భయం, ఒత్తిడిని అధిగమించడం ఎలా? చక్కటి ప్రణాళిక, సరైన దృక్పథం ఉంటే మీరు నమ్మశక్యం కాని విజయాలను సాధించగలుగుతారు.

Stress Management - ఒత్తిడిని తగ్గించుకోవడం ఎలా?

1. ఆత్మవిశ్వాసం కలిగి ఉండండి: మీరు చదివింది చాలు, మీరు తప్పకుండా పరీక్షను విజయవంతంగా రాయగలుగుతారు.

2. నెల్లెలా చదివినదాన్ని చివరి నిమిషంలో పూర్తిగా మార్చేయాలని భావించకండి. సాధ్యమైనంత వరకు ఇప్పటివరకు చదివిన విషయాలను పునరావృతం చేయండి.

3. ధ్యానం, ప్రాణాయామం చేయండి: ఇది మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతుంది.

4. Positivit ఉంచుకోండి: మీ మనసులో "నేను సాధించగలను" అనే భావన పెంచుకోండి.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎలా?

ఉదయం 4 నుంచి 8 గంటల వరకు మన మెదడు ఉత్తేజంగా పనిచేస్తుంది, కాబట్టి ఈ సమయంలో కఠినమైన విషయాలను చదవండి.

రాత్రివేళ అతి కష్టమైన టాపిక్స్ చదవడం కాకుండా, రివిజన్ చేసుకోవడం మంచిది.

పరిగణనీయమైన విరామాలు తీసుకోవడం మానవ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. 45 నిమిషాల చదువు - 10 నిమిషాల విరామం నియమాన్ని పాటించండి.

ముఖ్యమైన అంశాలను కాస్త సంక్షిప్తంగా లిఖించుకోవడం మంచిది, ఇది పరీక్ష ముందు మళ్లీ చదవడానికి సహాయపడుతుంది.

పరీక్ష రాయడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు:

1. ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుని సమయాన్ని ప్లాన్ చేసుకోండి.

2. తేలికైన ప్రశ్నలకు ముందు సమాధానం రాయండి, తద్వారా మొదట మంచి మార్కులు సంపాదించుకోవచ్చు.

3. సమాధానాలను శుభ్రంగా, స్పష్టంగా రాయండి. ముఖ్యమైన అంశాలను హైలైట్ చేయండి.

4. సమయం మిగిలితే పునఃసమీక్ష చేయండి. చిన్న తప్పులు సరిదిద్దుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.


మంచి లక్ష్యం ఏర్పరచుకోవాలి

ఇంటర్మీడియట్ పూర్తయ్యాక మీరు ఏం చేయాలనుకుంటున్నారు? డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, సివిల్స్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులుఏదైనా కావచ్చు. కానీ మీకు సరైన లక్ష్యం ఉంటేనే మీరు దానిని చేరుకోవచ్చు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే కాకుండా, దానిని చేరుకునే మార్గాన్ని కూడా స్పష్టంగా నిర్ణయించుకోండి. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్షిప్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవడం కూడా ముఖ్యమే.

ఆత్మవిశ్వాసమే విజయానికి తాళంచెవి

ఈ పరీక్షలు మీ జీవితాన్ని నిర్ధారించవు, కానీ మీ భవిష్యత్తు కోసం ఒక గొప్ప మెట్టుగా ఉపయోగపడతాయి. కాబట్టి, భయపడకుండా, ఒత్తిడికి గురి కాకుండా, సరైన ప్రణాళికతో ముందుకు సాగండి. మీ శ్రమకు, సమయపాలనకు మంచి ఫలితాలు రావడం ఖాయం. "మీ ఆత్మవిశ్వాసమే మీ విజయానికి మొదటి మెట్టు!" మీరు పరీక్షల్లో రాణించాలని మనసారా కోరుకుంటూ,

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన లో అన్నారు. వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుంది. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో, మార్చి 8వ తేదీ వరకు నిర్మల్ పట్టణం, ఖానాపూర్ మరియు భైంసా కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?

జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఎస్పీ పేర్కొన్న కేసులు:

1. యాక్సిడెంట్ కేసులు
2. చీటింగ్ (మోసం) కేసులు
3. కొట్టుకున్న కేసులు
4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు
5. చిన్న చిన్న దొంగతనం కేసులు
6. కరోనా సమయంలో నమోదైన కేసులు
7. డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు)
8. ఇతర రాజీపడదగిన కేసులు

కోర్టుకు ఎలా హాజరు కావాలి?

1. మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదుదారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.

2. తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.

3. కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.

జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు:

కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి

సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు

1. లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు

2. సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం

3. ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం

జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ తెలియజేసారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు

# ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



ముధోల్ : అమృత్ తెలంగాణ: మండలం లోని చించాల గ్రామంలోసోమవారం పెద్దమ్మ తల్లి అలయ మొదటి సంవత్సరం వార్షికోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు.పూజారి శివ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, అర్చనలు, హారతి తదితర పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద లస్మన్న, మైశా లస్మన్న,ఒరగంటి పండరి,శివురాం, తునుకు హన్మండ్లు, తానుర్ పండరి,ముత్తన్న,లక్ష్మీ కాంత్, భైరోళ్ల నడిపి లస్మన్న, భైరోళ్ల చిన్న లస్మన్న, సాయన్న,ఈరన్న,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళా పవిత్ర అమృత పుణ్య స్నానాలు ఆచరించిన జనసేన పార్టీ





అమృత్ తెలంగాణ:మార్చ్ 3 విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారా,వారి కుటుంబ సభ్యుల వారణాసి పుణ్య క్షేత్రాలు దర్శించుకోవడం జరిగింది...లి అల్లూరి సీతారామరాజు జిల్లా:వివరాల్లోకి వెళితే ఉల్లి సీతారాం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా భక్తజనంతో కిక్కిరిసిపోయిందని అన్నారు.. ఇలాంటి అవకాశం నాకు మా కుటుంబసభ్యులకు రావడం పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నానన్నారు... కొన్ని కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించినట్టు అని అలాగే మహా కుంభమేళా ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ఉత్సవం అధ్యాత్మిక పరిమళలు వెదజల్లే మహెూత్తర సమ్మేళనం అని, 144 ఏళ్లకొకసారి వచ్చే అధ్యాత్మిక సమ్మేళనం అని, ఆహ్వానం లేకుండానే కోట్లాదిమంది హాజరయ్యే వేడుక అని, భారతీయ ఆధ్యాత్మికతకు, ఆత్మకు ప్రతిరూపంకంగా భావించే మహా కుంభమేళాకు భారత దేశం హిందూసమాజానికి ప్రత్యేకమైనదని అన్నారు.. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు ముందుకు వెళ్లాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,ప్రసాదించాలని ఆ స్వామి వారిని మొక్కు కోవడం జరిగింది... భారతదేశ చరిత్రలో కుంభమేళాకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, ప్రయోజరాజ్ నిర్వహించనున్న ఈ మహా కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులకు, సాధువులకు, ఒక పెద్ద ఆధ్యాత్మిక సదస్సుగా నిలుస్తుందని, ఈ మహా కుంభమేళాకు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని,చెబుతుంటారు.. ఈ మహా కుంభమేళాను ఆదిశంకరాచార్యులు ప్రారంభించారని తెలిపారు...అలాగే గిరిజన ప్రాంత ప్రజలపై ఆ స్వామి వారి యొక్క ఆశీస్సులు ఉండాలని, గిరిజన ప్రజానీకంకి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నాం అన్నారు... అలాగే స్వామి వారి విశిష్ట తెలుపుతూ ఖగోళ శాస్త్రం ప్రకారం కుంభం అనేది ఒక రాశిని సూచిస్తుందని, ఈ రాశిలో కుంభమేళాను నిర్వహిస్తారని, సూర్యుడు, బృహస్పతి సంచారం ఆధారంగా ఈ కుంభమేళా తేదీలు నిర్ణయిస్తారు అని తెలిపారు...సూర్యుడు, బృహస్పతి సింహరాశిలో ఉన్నప్పుడు..నాసిక్ త్రయంబకేశ్వర్ లో కుంభమేళా నిర్వహిస్తారు అని అన్నారు... సనాతన ధర్మన్ని రక్షించడం హిందూ యొక్క బాధ్యత అని, ధర్మో రక్షతి రక్షితః అని వివరణ ఇచ్చారు.. అలాగే మన మతాన్ని గౌరవించడం మన సంప్రదాయం అని పర మతాన్ని ప్రేమించాలని అన్నారు... కులాలకు మతాలకు అతీతమైన పార్టీ జనసేన పార్టీ అని జనసేన పార్టీ స్థాపన నుండి జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒక సిద్ధాంతం కులాలను మతాలను కలిపే ఆలోచన విధానం అని అన్నారు... హిందూ సాంప్రాదాయ్యాన్ని ప్రేమిస్తాను, పరమతాన్ని గౌరవిస్తానన్నారు..కులాలకు మతాలకు అతీతంగా కుటుంబ సభ్యులుగా ముందుకు వెళ్ళి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర ప్రజానికానికి పిలుపునిచ్చారు...

# టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే




మార్కాపురం (ప్రకాశం)అమృత్ తెలంగాణ: మార్కాపురం పట్టణంలోని "శ్రీక" ఐఐటిజె ఈఈ-నీట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకుజిల్లా స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షకు 67 మంది 10 వ తరగతి విద్యార్థులు మరియు 71 మంది 9 వ తరగతి విద్యార్థులు హాజరయ్యారు.ఈ టాలెంట్ టెస్ట్ నందు 10 వ తరగతి విభాగంలో ఆలకురాపాడు కు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్టా వెంకట భార్గవి 87 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి 5000 రూపాయల నగదు బహుమతినీ కైవసం చేసుకున్నది.ఇక దోర్నాల కు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి యస్ యం డి మాజ్ అనే విద్యార్థి 77 మార్కులతో ద్వితీయ స్థానం పొంది 3000 రూపాయల నగదు బహుమతి పొందారు.ఇక 70 మార్కులతో మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన వై వి టీ చంద్రిక,దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన యస్ కే బషీర్ మరియు మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన టీ.రాకేష్ అనే ముగ్గురు విద్యార్థులు సంయుక్తంగా తృతీయ స్థానం పొంది 2000 రూపాయల నగదు బహుమతి పొందారు. 9 వ తరగతి విభాగంలో మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చెందిన టీ.భార్గవి అనే విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి 5000రూపాయల నగదు బహుమతి పొందారు. దేవరాజు గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భవిత అనే విద్యార్థి ద్వితీయ స్థానం పొంది 3000 రూపాయల నగదు బహుమతి పొందారు. అలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన యం.మధు శాలిని అనే విద్యార్థి తృతీయ స్థానం పొంది 2000 రూపాయల నగదు బహుమతి పొందారు.విజేతలకు స్థానిక మార్కాపురం సివిల్ జడ్జి దేవేందర్ రెడ్డి గారు బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థులందరూ తమకు ఇష్టమైన రంగం ను ఎంచుకొని ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీక ఫౌండేషన్ ప్రిన్సిపాల్ వేదవల్లి గారు మాట్లాడుతూ వేసవి సెలవులను రాబోవు విద్యా సంవత్సరం కొరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన దాతలకు జడ్జి గారు చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజు, రవి శేఖర్ రెడ్డి, ఆనంద్ బాబు, ఎడ్యుకేషనల్ ఎపిఫనీ మెరిట్ టెస్ట్ స్టేట్ కోఆర్డినేటర్ నబి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిలోపం ఉన్నా న్యాయవిభాగంలో ఉద్యోగాలకు అర్హులే

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: చారిత్రాత్మక తీర్పు వెల్లడిలో భాగంగా దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు న్యాయవిభాగంలో ఉద్యోగ అవకాశాలను తిరస్కరించలేమని సుప్రీంకోర్టు సోమవారం పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో న్యాయవిభాగాల్లో దృష్టిలోపం ఉన్న అభ్యర్థులకు రిజర్వేషన్ మంజూరు చేయకపోవడాన్ని సుమోటోగా స్వీకరించిన కేసుతో పాటు ఆరు పిటిషన్లపై గతేడాది డిసెంబర్3న జడ్జీలు జె.బి.పార్థివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. న్యాయ విభాగం నియామకాలలో విభిన్నప్రతిభావంతులు ఎటువంటి వివక్షను ఎదుర్కోకూడదని, కటాఫ్ లేదా విధానపరమైన అడ్డంకులను తొలగించి సమానత్వాన్ని కల్పించేందుకు రాష్ట్రం నిశ్చయాత్మక చర్యను చేపట్టాలని జడ్జి ఆర్. మహదేవన్ పేర్కొన్నారు. కేవలం వైకల్యం కారణంగా ఏ అభ్యర్థినీ పరిగణనలోకి తీసుకోకుండా ఉండకూడదని తీర్పు పేర్కొంది. మధ్యప్రదేశ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (రిక్రూట్‌మెంట్ మరియు సర్వీస్ షరతులు) రూల్స్ 1994లోని కొన్ని నియమాలను కూడా సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. దృష్టిలోపం ఉన్న, తక్కువ దృష్టి ఉన్న అభ్యర్థులను న్యాయసేవల్లోకి ప్రవేశించకుండా నిషేధించాయి. తీర్పు వెల్లడైన అనంతరం .. ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న పిడబ్ల్యుడి (విభిన్న ప్రతిభావంతులు) అభ్యర్థులను న్యాయసేవా విభాగంలోకి తీసుకోవాలని పేర్కొంది. ఆ అభ్యర్థులు అర్హులైతే ఖాళీగా ఉన్న పోస్టులలో నియమించాలని తెలిపింది.

# నేహా శర్మ మతి చెడే అందాలు



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సరసన చిరుత చిత్రంలో నటించిన నేహాశర్మ కొద్ది రోజులుగా విదేశీ ఫుట్ బాల్ ఆటగాడు పీటర్ తో బహిరంగంగా షికార్లు చేయడం చర్చనీయాంశమైంది. మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సరసన చిరుత చిత్రంలో నటించిన నేహాశర్మ కొద్ది రోజులుగా విదేశీ ఫుట్ బాల్ ఆటగాడు పీటర్ తో బహిరంగంగా షికార్లు చేయడం చర్చనీయాంశమైంది. ఈ భామ అతడితో ఎంతో చనువుగా కనిపించిన ఫోటోలు ఇంతకుముందు వైరల్ అయ్యాయి. పీటర్ స్లిస్కోవిక్ 33 ఏళ్ల క్రొయేషియన్ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ క్రీడాకారుడితో నేహా శర్మ నిండా ప్రేమలో మునిగిందని కథనాలొచ్చాయి. ఇదిలా ఉండగానే ఈ బ్యూటీ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ, ఫీలర్లు వదులుతూనే ఉంది. తాజాగా ఓ త్రోబ్యాక్ ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, ఫ్యాన్స్ కి మతులు చెడగొట్టింది. బ్లాక్ టాప్, బ్లాక్ మినీ బాటమ్ తో నేహా శర్మ ఎంతో అందంగా, రొమాంటిగ్గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఫ్యాన్స్ వైరల్ గా షేర్ చేస్తున్నారు. నేహా శర్మ 2007లో చిరుత చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత బాలీవుడ్ లో మాత్రమే నటించింది. నేహా నటించిన చివరి హిట్ సినిమా అనే వెబ్ సిరీస్‌లో న్యాయవాది నిహారిక సింగ్ పాత్రలో ఆకట్టుకుంది. తదుపరి ఓ ప్రముఖ హీరో సరసన ఈ బ్యూటీ నటించనుందని సమాచారం. అయితే తెలుగు, తమిళంలో నటించేందుకు శర్మా గాళ్ అంతగా ఆసక్తిని కనబరచకపోవడం ఆశ్చర్యపరుస్తోంది.

# ఐకాన్ స్టార్ సినిమాలో విల్ స్మిత్ ప్రయత్నం ఫలించలేదా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి చిత్రం ఏడైరెక్టర్ తో అన్నది మరికొన్ని రోజుల్లో క్లారిటీ వస్తుంది. ముందుగా త్రివిక్రమ్ తో పట్టాలెక్కిస్తాడా? అట్లీని తెరపైకి తెస్తాడా? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. అయితే నెట్టింట ప్రచారంలో చూస్తే అట్లీ పేరే వినిపిస్తుంది. ముందుగా అట్లీతోనే మొదలవుతుందని...2 026 లో గురూజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అట్లీ ప్రాజెక్ట్ కి సంబంధించి మరో ప్రచారం కూడా తెరపైకి వచ్చింది.

ఇందులో ఓ ప్రధాన పాత్ర కోసం హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ ని తీసుకురావాలని భావించాడుట. కానీ విల్ స్మిత్ పారితోషికం చూసి అట్లీ వెనక్కి తగ్గుతున్నట్లు వినిపిస్తుంది. అయితే అట్లీ విల్ స్మిత్ ని తీసు కొచ్చేంత గొప్ప స్టోరీ సిద్ధం చేసాడా? అన్నది పెద్ద డౌట్. ఎందుకంటే అట్లీ సినిమాలన్నీ కమర్శియల్ గానే రెగ్యులర్ ఫార్మెట్ లో ఉంటాయి. అతడి కథలేవి గొప్పగా ఉండవు. నేల విడచి సాము చేయవు. హీరో స్టార్ డమ్ ని తెలివిగా స్క్రిప్ట్ లో కమర్శియల్ లైజ్ చేసి సినిమా తీయడం అన్నది అట్లీకే చెల్లింది.

మరి ఇలాంటి కమర్శియల్ స్టోరీ ఒకవేళ విల్ స్మిత్ వరకూ వెళ్లినా అంగీకరిస్తాడా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరి ఈ ఐడియా ఎలా వచ్చిందో? ఆ పెరుమాళ్లకే తెలియాలి. అలాగే ఈ సినిమాలో జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా తీసుకుంటున్నారుట. ఇప్పటికే జాన్వీ తెలుగు సినిమాలు చేస్తోంది. ఈ కోణంలో బన్నీతో ఛాన్స్ వస్తే ఆమె వదలుకునే అవకాశకమే లేదు. దీన్ని గొప్ప అవకాశం భావించి అంగీకరిస్తుంది.

మరో సినిమాతో డేట్లు క్లాష్ కాకుండా ఉంటే చాలు కాదనకుండా ఒకే చేస్తుంది. జాన్వీ కాకుండా ఇంకా మరో ముగ్గురు భామల్ని సైతం స్క్రిప్ట్ డిమాండ్ చేస్తుందిట. అలాగే ఈ సినిమా బడ్జెట్ 600 కోట్లు అని సమాచారం. అందులో వంద కోట్లు అట్లీ-బన్నీ పారితోషకంగానే పోతుందిట. అంటే మిగతా బడ్జెట్ సినిమా నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఈ సినిమాతో నిర్మాణంలో బన్నీ వాటా దారుడిగా మారాలని చూసినా? ఆ ఛాన్స్ దక్కలేదని ఇప్పటికే ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే.

# కిరణ్ అబ్బవరం బంపర్ ఆఫర్.. కనిపెడితే క్రేజీ బైక్ గిఫ్ట్..




తన అప్ కమింగ్ మూవీ దిల్ రూబా మూవీ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఏకంగా బైక్ ను గిఫ్ట్ గా ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం బంపర్ ఆఫర్ ప్రకటించారు. తన అప్ కమింగ్ మూవీ దిల్ రూబా మూవీ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఏకంగా బైక్ ను గిఫ్ట్ గా ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. సినిమాలో ఉపయోగించిన బైక్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకు గాను దిల్ రూబా మూవీ స్టోరీ కనిపెడితే చాలని అన్నారు. ఇప్పటివరకు ప్రమోషన్లలో తాము పలు హింట్స్ ఇచ్చామని పేర్కొన్నారు. కథని ఎవరైతే ఊహించి తమకు చెబుతారో వాళ్లకు బైక్ గిఫ్ట్ ఇస్తానని తెలిపారు. తాజాగా ఆ విషయాన్ని అనౌన్స్ చేస్తూ వీడియో రిలీజ్ చేశారు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతూ వైరల్ గా మారింది. "దిల్ రూబా నా ప్రేమ, కోపం కలయికే. ఇదే నా లవ్ (బైక్). నా ఆర్ట్ డైరెక్టర్ చాలా కష్టపడి డిజైన్ చేశారు. ఈ బైక్ బయట మార్కెట్ లో దొరకదు. అందుకే మీకు ఇచ్చేదామనుకుంటున్నా. అది కావాలంటే మీరు పెద్దగా కష్టపడక్కర్లేదు. ఇప్పటి వరకు దిల్ రూబా నుంచి వచ్చిన పాటలు, టీజర్, ట్రైలర్ బట్టి మూవీ ప్లాట్ గెస్ చేయండి" అని చెప్పారు. "మోస్ట్ క్రియేటివ్ గా ఎవరు మూవీ కథ గెస్ చేస్తారో.. వాళ్లకు బైక్ ను ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఇచ్చేస్తాను.. ఈ బైక్ ను ఎవరు గెలుచుకుంటారో వాళ్లతో ఫస్ట్ డే ఫస్ట్ షో సినిమాకు వెళ్తాను. వెళ్లి ఎంజాయ్ చేద్దాం. నాకు బాగా నచ్చిన బైక్ ను గిఫ్ట్ గా ఇస్తా.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



నివేక్ష హాట్ ఇన్ లెహంగా

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com